అమ్మా భవానీ.. వెళ్లి రావమ్మా..!

పెనుబల్లిలో..

- ఉమ్మడి జిల్లాకు ఆధ్యాత్మిక శోభ
- ఊరూరా కనకదుర్గ విగ్రహాల శోభాయాత్రలు
- మేళ తాళాల నడుమ నిమజ్జన మహోత్సవం

అశ్వారావుపేట రూరల్‌లో..

కూసుమంచి రూరల్ పరిధిలో..

కూసుమంచిలో..

అశ్వారావుపేట పట్టణంలో..

బోనకల్లులో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కోలాటం

అశ్వారావుపేట గ్రామీణ ప్రాంతంలో..

ఖమ్మం రూరల్ పరిధిలో..

బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

ప్రజాసేవే పరమావధి

ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు

మణుగూరు టౌన్, అక్టోబర్ 25: పినపాక నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే తన పరమావధి అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. బుధవారం ఆయన మణుగూరు పట్టణంలో నిర్వహించిన పాదయాత్ర నిర్వహించి పట్టణవాసులను ఓట్లు అభ్యర్థించారు. నియోజకవర్గానికి కోట్లాది రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో తీర్చిదిద్దానన్నారు. ప్రచారంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, నాయకులు అడపా అప్పారావు, కుర్రి నాగేశ్వరరావు, యాదగిరి గౌడ్, నవీన్, వట్టం రాంబాబు, నూకరపు రమేశ్, వేముల లక్ష్మయ్య, బాబూజాన్, ముద్దంగుల కృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ది ప్రజాసంక్షేమ మ్యానిఫెస్టో

సత్తుపల్లి ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సండ్ర

ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 25: బీఆర్ఎస్‌ది ప్రజాసంక్షేమ మ్యానిఫెస్టో అని ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య అన్నారు. బుధవారం ఆయన సత్తుపల్లి పట్టణంలోని 6, 7, 8, 9, 18, 19, 20, 21, 22, 23 వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహాయ సహకారాలతో సత్తుపల్లిలో అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. ముస్లింల కోసం షాదీఖానా, రజకులకు చాకలి ఐలమ్మ భవన్, దళితులకు అంబేద్కర్ ఆడిటోరియం నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో సువిశాలమైన మునిసిపల్ భవన్ నిర్మించామన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత సీఎం కేసీఆర్ ప్రతి వ్యక్తికి 'కేసీఆర్ బీమా' వర్తింపజేస్తారన్నారు. గతంలో కేవలం రైతులకు మాత్రమే బీమా సౌకర్యం ఉండేదని, వచ్చే సంక్రాంతి నాటికి అందరికీ బీమా వర్తిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అంటూ ప్రచారంలో ప్రజలను మోసగిస్తున్నదన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఉచిత విద్యుత్ అంటూ రైతులను మోసం చేసిందన్నారు. దీంతో అక్కడి రైతులు తన సరిహద్దు ప్రాంతాలకు వచ్చి కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేసి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. సత్తుపల్లి మరింత అభివృద్ధి సాధించాలన్నా, ముస్కుందు సత్తుపల్లి జిల్లాగా ఏర్పడాలన్నా అది బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. ప్రచారంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మునిసిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మచైర్మన్ వనమా వాసు, కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, చాంద్‌పాషా, మల్లూరు అంకమరాజు, అమరవరపు కృష్ణారావు, అమరవరపు విజయనిర్మల, పాషా, హనీషా, రఫీ, సూరంశెట్టి సురేశ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రఫీ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే భట్టి విక్రమార్క ప్రజలకు చేసిన మేలు సున్నా

బీఆర్ఎస్ మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు

కమల్‌రాజుకు స్వాగతం పలుకుతున్న మహిళలు

మధిర, అక్టోబర్ 25: మధిర నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే భట్టి విక్రమార్క చేసిన మేలు సున్నా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు అన్నారు. బుధవారం ఆయన ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా నెమలి శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో తన ఎన్నికల ప్రచార వాహనానికి పూజలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణుల మోటార్‌సైకిల్ ర్యాలీతో కలిసి రామచంద్రాపురం వరకు చేరుకున్నారు. అనంతరం లింగాల ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో మధిరలో బీఆర్ఎస్ విజయం ఖాయమన్నారు. సీఎం కేసీఆర్ పాలనపై ప్రజల్లో మంచి విశ్వాసం ఉందన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయన్నారు. రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే భట్టి విక్రమార్కకు ప్రజాసంక్షేమం పట్టదన్నారు. ఎమ్మెల్యేగా గెలవకపోయినా లింగాల కమల్‌రాజు నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి, సంక్షే పథకాలను చేరవేయడంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు బీఆర్ఎస్ పథకాలకు కాపీ అన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, నాయకులు గుర్రం రామారావు, చిత్తారు నాగేశ్వరరావు, శీలం వెంకటరెడ్డి, కనుమూరి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కటికల సత్యనారాయణరెడ్డి, కరివేద సుధాకర్, బిక్కి కృష్ణప్రసాద్, తాళ్లూరి హరీశ్, జిల్లేపల్లి బాబూరావు, అబ్బూరి రామన్, కోన నరేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు నరసింహారావు, బుచ్చయ్య, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే మారుమూల గ్రామాల అభివృద్ధి

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా

పాల్వంచ రూరల్, అక్టోబర్ 25: బీఆర్ఎస్‌తోనే మారుమూల గ్రామాల అభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం ఆయన దంతెలబోర, ఎస్సీ కాలనీ, గంగదేవి గుప్ప, సంగం, బోజ్యాతండా, నారాయణరావుపేట, నాగారం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం వనమా మాట్లాడుతూ.. తాను అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేశానన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వచ్చే నెల 5న కొత్తగూడెంలో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, జడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, ఎంపీపీ మడి సరస్వతి, వైస్ ఎంపీపీ గురవయ్య, పార్టీ ముఖ్యనాయకులు మల్లెల శ్రీరామ్మూర్తి, కిలారు నాగేశ్వరావు, కాంపెల్లి కనకేశ్, మహీపతి రామలింగం, ఎస్వీ ఆర్కే ఆచార్యులు, బాలకృష్ణ, వీర్రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే వనమా

ఎన్నికల్లో గెలిపించండి.. సమస్యలను పరిష్కరిస్తా

బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, అక్టోబర్ 25: 'ఎన్నికల్లో గెలిపించండి.. ప్రజా సమస్యలను పరిష్కరిస్తా'నని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం అడవి రామవరంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. తాను ఏజెన్సీకి చెందిన వాడినని, గిరిజనల సమస్యలపై తనకు సంపూర్ణమైన అవగాహన ఉందన్నారు. ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధికి కొనసాగింపు ఉంటుందన్నారు. అనంతరం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల చివరి రోజు నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. పర్యటనలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, నాయకులు కణితి రాముడు, బొలిశెట్టి రంగారావు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

ఎన్నికల ప్రచారంలో తెల్లం వెంకట్రావు

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616